నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 30, జూన్ 2024 పేజీలు - 8

# వచ్చే నెల 8వ తేదీ నుండి జిల్లాస్థాయి ప్రజావాణి యధాతథం



## ఈ సోమవారం సైతం మండల స్థాయిలోనే ఫిర్యాదులు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

తదుపరి వచ్చే సోమవారం (8.7.2024) నుండి జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చే ఫిర్యాదులు సమర్పించాలనుకొనే ఫిర్యాదుదారులు సంబంధిత మండలాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనే ఫిర్యాదులు సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారం కావాలన్న ఉద్దేశ్యంతో గత సోమవారం మొదటి సారిగా మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్టం చేసేందుకు ఈ వారం సైతం మండల స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే వచ్చే సోమవారం 8.7.2024 నుండి జిల్లా ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తామని తెలిపారు.

# బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం

వివరాలు 8లో

# సూర్య కథనానికి అపూర్వ స్పందన



- మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిలిపిన ప్రవేట్ వాహనాలపై స్టేషన్‌లో పిర్యాదు
- ప్రవేటు వాహనదారుల పై ఆగ్రహం చేసిన జిల్లా వైద్యాధికారి
- త్వరలో మెయిన్ గేట్ వాచామన్ సమస్యను పరిష్కరిస్తాం
- సూర్య కథనంపై స్పందించిన ఇంచార్జీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొంత కాలంగా కొంత మంది సొంత వాహనాలు, ప్రవేట్ వాహన దారులు వాహనాలు నిలుపుచుండటంతో ఇదే అదునుగా భావించిన సంత వ్యాపారస్తులు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో విచ్చల విడిగా వాహనాలు నిలపడం పై ఈ నెల 28న సూర్య దిన పత్రికలో "వాహనాలు నిలుపుటకు కేరాఫ్ అడ్రస్ మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం".దీనిపై స్పందించిన ఇంఛార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి శనివారం మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో నిలుచున్న వాహనాలపై అరా తీశారు.వెంటనే అట్టి వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ నంబర్‌లను తీసుకొని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐకు పిర్యాదు చేయాలని ఆసుపత్రి డాక్టర్‌లకు ఆదేశాలు జారీచేశారు. అదే విధంగా వాహనాలు నిలుపు స్థలంలో వాహనాలను నిలుపుకుండ ఒక ఫ్లెక్సీ నీ కూడా ఏర్పాటు చేయమని సూచించారు.ఆసుపత్రి మెయిన్ గేటును సరి చేసి త్వరలో పూర్తి స్థాయిలో ప్రభుత్వ వాహనాలు మాత్రమే వచ్చే పోయే విధంగా ఒక వాచ్ మన్ కూడా నియమిస్తామన్నారు. ఇక నుండి ఆరోగ్య కేంద్రంలో ఎవరు కూడా ప్రవేట్ వాహనాలు నిలుపవద్దని ఒకవేళ నిలిపినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు అసుపత్రిలో నిలిపిన వాహనాలు రిజిస్ట్రేషన్ నెంబర్‌లను నోట్ చేసుకుని వాహనాలు తొలగించుటకు డాక్టర్లు స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లుకు లేఖ రాశారు. జిల్లా వైద్యాధికారి వెంట డాక్టర్‌లు నర్మద, మాధురి, ఫార్మా సిస్ట్ బోల్లు యాదగిరి, స్టాఫ్ నర్సు సుదా, సూపర్వైజర్ ఆశ్వాక్‌లు ఉన్నారు.

# నంబర్‌ప్లేట్ లేకుండా తిరిగే వాహనాల పై చీటింగ్ కేసు నమోదు

## జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్‌ప్లేట్‌లేని 1769 వాహనాలు పట్టుబడి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జిల్లా బ్యూరో




నేర నియంత్రణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారం రోజులలో నెంబర్ ప్లేట్ లేకుండి తిరిగే 1769 వాహనాలను పట్టుబడి చేయబడినాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని, నేరాల నియంత్రణ చేధన కొరకు ఈ విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటి నుండి జిల్లాలో నెంబర్ ప్లేట్ లేకుండా గానీ, నెంబర్ ప్లేట్లు ట్యాంపర్ చేసి గాని ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో నేర నియంత్రణకు అందరూ సహకరించాలని విజప్తి చేశారు. జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందుతున్న ఎస్సైలు బి. యాదగిరి, ఎస్. నందులాల్, ఏఎస్సైలు ఎం.ఏ. ఖ దీర్, యస్. వెంకటేశ్వర్లు, ఎ.ఆర్.ఎస్.ఐ ఎన్. నరసింహ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రావు, ఎల్.జి.ఎస్ పుల్లమ్మలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి వారు పోలీస్ శాఖకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవమైన పోలీస్ శాఖలో చేరి సుదీర్ఘకాలం సేవలు అందిస్తూ పదవి విరమణ చేయడం చాల అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, బిడిఎస్పీ రమేష్, ఏవో శ్రీనివాస్, సూపరిండె ంట్ షబ్బీర్, ఆర్‌ఐలు, సూరప్పనాయుడు, సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ

వివరాలు 8లో

సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ డివిజన్, గుడిపల్లి, నకిరేకల్, తిప్పర్తి, నార్కట్‌పల్లి, చిట్యాల, గుర్రంపోడు, మాడ్గులపల్లి, వేములపల్లి, త్రిపురారం, హాలియా రూరల్, కనగల్.
సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, మఠంపల్లి, కోదాడ డివిజన్, హుజూర్‌నగర్ రూరల్, నేరేడుచర్ల రూరల్, ఆత్మకూరు (ఎస్).
యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, చౌటుప్పల్ టౌన్, ఆలేరు, మోటకొండూరు, బీబీనగర్ రూరల్, రామన్నపేట, భువనగిరి రూరల్ విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య


# కుర్ర కన్నెలాల్ పార్థివదేహానికి నివాళి అర్పించిన శంకర్ నాయక్



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని బాల్నేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రు కన్నెలాల్ మృతి చెందారు. విషయం తెలిసిన డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమ్లా నాయక్, దశరథ్ నాయక్, నక్క వెంకటేశ్వర్లు, కొమ్ము దాసు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఈఆర్‌పి, శ్రీనిధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



దేవరకొండ మేజర్ న్యూస్: దేవర కొండ పట్టణంలోని తన నివాసంలో ఎస్‌ఈఆర్‌పి, శ్రీనిధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బాలునాయక్. ఇందిరాక్రాంతి పథకం ద్వారా ప్రతి మహిళ సభ్యురాలు వడ్డీలేని రుణాలు, ఈ పథకం ద్వారా సూక్ష్మ చిన్న పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సంఘాలను అవకాశం లభిస్తుందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. మహిళా సంఘాల తీర్మానం ద్వారా మీసేవ కేంద్రాల ఏర్పాటు, ప్రతి మహిళకు 2 లక్షల రూపాయల రుణం మాఫీ, మహిళా సంఘాలతో సభ్యత్వం పొంది ఉన్న వారికి ఇన్సూరెన్స్ మహిళా సంఘంలో సభ్యత్వం పొంది, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రమాద భీమా పథకం ద్వారా 10 లక్షల రూపాయాలు

# ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించండి

## ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్: దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన నియోజకవర్గంలోని ప్రజలను



ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను విని తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షులు

# డి. శ్రీనివాస్‌కి అశ్రు నివాళులు

## ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి, రాజకీయ దురంధరుడుగా పేరు గావించిన ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల కొండమల్లెపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం జరిగింది. విద్యార్థి నాయకులుగా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి మూడు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యతలు నిర్వహించి పాలనలో తన మార్క్ చూపించి డిల్లీ పెద్దల మనసులో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యసభ సభ్యులుగా ప్రాతినధ్యం వహించారు. రాజకీయంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన అటువంటి నాయకునికి అశ్రు నివాళులు అర్పిస్తున్నట్లు ఒక ముఖ్య ప్రకటనలో తెలిపారు.

# వర్షం రాక... రైతు ముఖంలో ఆనందం



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : గత నాలుగు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షాలకు రైతన్న ముఖంలో ఆనందం, మెట్ట పంటలు బాగా పండాలని, రైతులు అందరూ బాగుండాలని, పంట దిగుబడి బాగా రావాలని మేళ్లచెరువు, మండలం, గ్రామానికి చెందిన బచ్చు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి(రైతు) ఆకాంక్షించారు.

# గ్రామ పంచాయతీలో ప్రారంభం కానున్న ప్రజావాణి



మిర్యాలగూడ రూరల్, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవంతిపురం గ్రామపంచాయతీలో ప్రజావాణి కార్యక్రమంలో జులై 4వ తేదిన గురువారం ప్రారంభిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రి తెలిపారు. అలాగే ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలు వినతుల ద్వారా గ్రామ పంచాయతీలో ఇవ్వాలని తెలిపారు. ప్రతి గురువారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్యం, మురుగునీటి నిర్వహణ, మంచినీటి సరఫరా, నీటి నూతన కనెక్షన్లు, వీధి దీపాల సమస్య, ఇండ్ల నిర్మాణ అనుమతులు, రైతు భరోసా ఇలా తదితర సమస్యలు ఉంటే ప్రతి గురువారం నిర్వహించే ప్రజావాణిలో తమ సమస్యలు వినతులు ద్వారా తెలియజేయాలని అట్టి సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే విదంగా తగు చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి గాయత్రి తెలిపారు.

# తెలంగాణ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ కోకన్వీనర్‌గా దైద రాజీవ్



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్: తెలంగాణ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ కోకన్వీనర్‌గా దైద రాజీవ్‌ను నియమిస్తూ డివిజన్ కన్వీనర్ ఉబ్బపల్లి శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. నన్ను కో కన్వీనర్‌గా నియమించిన ప్రతి ఒక్కరికి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరికి నా యొక్క ధన్యవాదలులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్ శరత్, నాగరాజు, ఉబ్బపల్లి నాగేందర్ పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్డు పనులను పరిశీలించిన ఈఈ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మెయిన్ రోడ్డు విస్తరణ పనులను, డ్రైనేజీ నిర్మాణం పనులను శనివారం పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రోడ్డు నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి. శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ డిఈ మనోహరి, ఎఈ సురేష్, డాక్టర్ జి లక్ష్మి నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇప్ప బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించిన ఎమ్మెల్యే

నేరేడుగొమ్ము, మేజర్‌న్యూస్ : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప బాల్‌రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకొని శనివార ం వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరమార్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, వారితో పాటు మండల జెడ్పిటిసి బాలు నాయక్, ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటయ్య, ఎస్టీ సెల్ సోమాని, బస్వా రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పాప నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ నాయకులు భరత్, వెంకటయ్య, గిరి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

### తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. శనివారం యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి పాదాల దగ్గర కాంగ్రెస్ పార్టీ ఫిషర్స్ మెన్ కమిటీ చైర్మన్ పయ్యావుల జానకి రాములు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నకు మంత్రి పదవి రావాలని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసి బిడ్డ, బీర్ల ఐలన్నకు మంత్రి పదవి వస్తే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బందరపు భిక్షపతి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల హేమేందర్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, కలకుంట్ల శేఖర్, పస్నీర్ భరత్, గౌలికర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరు పాల సంఘం చైర్మన్‌గా రెబ్బసు సత్యనారాయణ



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో శనివారం పాల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పాల సంఘం చైర్మన్‌గా రెబ్బసు సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి జనార్ధన్ రెడ్డి, బండారు నరసింహారెడ్డి, కల్లెం బాల్ శంకర్, ముత్యాలు, ఆవుల స్వామి, ఆవుల సత్యనారాయణ, డైరెక్టర్లు చంద్రయ్య మురళీధర్ రెడ్డి అండాలు కృష్ణయ్య చంద్రమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలసంఘం డైరెక్టర్లుగా గెలుపొందిన శ్రీశైలం, సత్తయ్య

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో పాల సంఘం డైరెక్టర్ ఎన్నికల్లో భాగంగా శనివారం నిర్వహించిన పాల సంఘం ఎన్నికల్లో బుర్ర



శ్రీశైలం రెబ్బసు సత్తయ్య నూతన డైరెక్టర్లుగా గెలుపొందారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పాల సంఘం అభివృద్ధి కోసం డైరెక్టర్లు పనిచేస్తారని అన్నారు. అంతేకాకుండా రెండు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు నిర్వహించగా రెండు మన పార్టీ గెలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జెక్కిడి నర్సిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, కొప్పుల బాలరాజు, బుర్ర నరసింహ, దేశపాక పెంటయ్య, కురుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేసిన మార్నింగ్ వాకర్స్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రమోషన్‌లో భాగంగా పదోన్నతి పొందిన వ్యాయామ ఉపాధ్యాయుడు చండీ ప్రసాద్ స్వామి రాజ్ మల్లేశం ఉపాధ్యాయులకు మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్ నాగేల్లి వలి వంగరి రమేష్, మైసోల్ల శ్రీకాంత్, పల్లెర్ల నరేష్, రావుల మహేష్, పోలెపాక శ్రీను పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కరిస్తా

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వినతిపత్రం అందజేసిన చండూరు పట్టణ చేనేత కార్మికులు



చండూర్ మేజర్ న్యూస్: చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కారం అయ్యేలా చొరువ చూపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు నేతృత్వంలో చండూరు చేనేత కార్మిక సంఘం, చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో పలువురు చండూరు పట్టణ చేనేత కార్మికులు శనివారం మునుగోడులోని ఆయన క్యాంపు కార్యాలయలో కలిసి వినతిపత్రం అందజేశారు. త్రిఫ్ట్ ఫండ్‌కు సంబంధించి పెండింగ్ చెక్కులు వెంటనే విడుదల అయ్యేలా ఆర్థిక ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తానన్నారు. చేనేత మిత్ర ద్వారా నెలకు 3000 వచ్చేలా చూస్తానన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను ఒక్కొక్కటి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంతోనే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని గుర్తు చేశారు. వైఎస్ఆర్ హయాంలో 312 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేయించిన విషయం అందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వూస్ చైర్మన్ దోటి సుజాత, చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, కర్నాటి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, రావిరాల శ్రీను, ఏలె శ్రీను, చెరుపల్లి కృష్ణ, ఏలె సుధాకర్, పున్న భిక్షమయ్య, గుర్రం శేఖర్, చెరుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: 29 గరిడేపల్లి 01

అంగన్వాడీ టీచర్స్ సిఐటియు సెక్టార్ కమిటీ ఎన్నిక

గరిడేపల్లి మేజర్ న్యూస్: కీతవారిగూడెం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్ల సిఈటియు సమావేశం జరుగగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే యాకూబ్, అనంత ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని అంగన్వాడీ టీచర్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, కనీస వేతనం 21 వేలకు పెంచాలని అదనపు పనిభారం తగ్గించాలని టిఏ,డిఏ పెండింగ్ బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం సిఐటియు యూనియన్ ద్వారా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా రాచమల్ల నాగమణి, వంశీ ప్రియ కార్యదర్శిగా, కోశాధికారిగా ఎల్లమ్మ, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిగా మోదాల పద్మ, ఎం బుజ్జి ఎన్నుకున్నారు.

# బ్రాహ్మణపల్లి గ్రామ సెంటర్ చైర్మన్‌గా గవ్వల గంగరాజు



గుండాల మేజర్ న్యూస్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ సెంటర్ చైర్మన్‌గా గవ్వల గంగరాజును డైరెక్టర్లు ఏక గ్రీవంగా ఎన్నిక చేశారు. మూడు డైరెక్టర్లు ఖాళీ అవడంతో వారి స్థానంలో డైరెక్టర్లుగా ముత్యం సోమయ్య, బాకిరావు నర్సయ్య గవ్వల గంగరాజును ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లందరూ కలిసి గోల గంగరాజును నూతన పాల సెంటర్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా చింతకింది మల్లయ్య, రమేష్, బండారు శ్రీను, మేడ రామచంద్రం, భిక్షం, సంపత్ రాజిరెడ్డి, పాల సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ గిడ్డంగుల చైర్మన్ వేద సాయిచందు వర్ధంతి వేడుకలు



గుండాల మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ గిడ్డంగుల చైర్మన్ వేద సాయి చందు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాయి చందు మరణం టీఆర్ఎస్ పార్టీకి యావత్ తెలంగాణ ప్రాంతానికి తీరనలోటని తెలంగాణ ఉద్యమంలో తన ఆటా, పాటలతో కీలకపాత్ర పోషించి ముఖ్యంగా యువతను ఉత్సాహంగా ఉద్యమంలో పాల్గొనే విధంగా కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతారం ఎంపిటిసి బొంగే శ్రీశైలం, నాయకులు రాములు, శోభన్ బాబు, నరహరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద కరంగా విద్యుత్ నియంత్రిక



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రం లో ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న విద్యుత్ నియంత్రిక కు రక్షణ గోడ లేక పోవడం తో ప్రమాద కరంగా ఉందని స్థానికులు తెలిపారు. పాఠశాల కు వచ్చే విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని అధికారులు స్పందించి నియంత్రిక చుట్టు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని కోరారు.

# ఎందరో క్రీడా విద్యార్థులను తీర్చిదిద్దిన యోధుడు తూము హనుమంతుడు

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

### ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి

### మండల విద్యాధికారి రాములు నాయక్





నూతనకల్, మేజర్‌న్యూస్ : తన ఉద్యోగ పదవీకాలంలో ఎందరో క్రీడా విద్యార్థులను తీర్చిదిద్దిన యోధుడు, కార్య సాధకుడు, విద్యార్థుల భవిష్యత్తుని తన లక్ష్యంగా ఎంచుకొని ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన వ్యక్తి, శక్తి పి.డి తూము హనుమంతరావు అని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, మండల విద్యాధికారి రాములు నాయక్‌లు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేయుచున్న హనుమంతరావు ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉద్యోగ పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన పనులను గుర్తుచేసుకొని వారిని కొనియాడారు. తన దగ్గర విద్యనేర్చిన విద్యార్థులు తనతో పని చేసిన తోటి ఉపాధ్యాయులు అందరూ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయుడు హనుమంతరావుని రథంపై ఊరేగింపుగా తీసుకు వెళుతూ ఆ రథాన్ని విద్యార్థులందరూ లాగడం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని అన్నదానం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాదాల దగ్గర శనివారం జిల్లా జానకి రాములు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల ఐలన్నకి మంత్రి పదవి రావాలని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, ఎరుకల ఏమేందర్ గౌడ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, పన్నీర్ భరత్, ఎరుకల వెంకటేష్ గౌడ్, బాల్ రెడ్డి, రాజేష్, హరీష్, ములుగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం

## ఎమ్మెల్యేని సన్మానించిన అధ్యాపకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మోడల్ స్కూల్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం వినతి పత్రం అందజేశారు. చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)కు వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పాఠశాలకు రావడానికి మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ నుండి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందజేయగా, వారు ఈ విషయంపై వెంటనే సానుకూలంగా స్పందించి, ఈ మార్గంలో బస్సును ఉదయం 8 గంటలకు కుర్మేడ్ ఎక్స్ రోడ్ నుండి, కుర్మపల్లి, సాయి రెడ్డిగూడెం, ఎం.మల్లెపల్లి, పీకే, మల్లెపల్లి, కిష్టరాయినిపల్లి, నరసింహాపురం, రాయినిగూడెం, వర్కాల, చింతపల్లి ఎక్స్ రోడ్, మోడల్ స్కూల్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాతిరేకాలు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రైస్సున్నిసాబేగం, శ్రీనివాస్, వెంకన్న, గౌతం బాబు, సునీల్, ఆంజనేయులు, విజయ్ కుమార్,భార్గవ్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి



## కొండేటి శ్రీను

హాలియా, మేజర్‌న్యూస్ : నేటి సమాజంలో విద్య వ్యాపారంగా మారిపోయిందని, కేజీల లెక్కన విద్యను అమ్ముకుంటున్నారని, ప్రైవేటు విద్యాసంస్థల విద్యా వ్యాపా రాన్ని అరికట్టాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను శనివారం హాలియాలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా మారిందని, నాణ్యమైన విద్య పేరిట ప్రైవేట్ పాఠశాలలు విచ్చల విడిగా దందా ప్రారంభించారని, వారన్నారు. పేద మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులు వారి సంపాదన పాఠశాల ఫీజులకు సరిపోవటం లేదని వారన్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రైవేటు పాఠశాలలకు వివిధ రకాల పేర్లు పెట్టి, రంగురంగుల కరపత్రాలు, హోర్డింగులు, బోర్డులు, ప్లెక్సీలతో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ పేద ప్రజలను ఆకట్టుకుంటున్నారని, విద్యతోపాటు, పాఠశాలలో ఫీజులు, బట్టలు, బూట్లు, టై, బెల్టు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్‌ల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నారని వారన్నారు. వీటితోపాటు వ్యాన్ ఫీజు ఇతర రకాల ఫీజులతో ప్రారంభంలో మాయమాటలు చెప్పి తర్వాత, తల్లిదండ్రులను ఇబ్బంది లకు గురి చేస్తున్నారని వారన్నారు. పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహిస్తూ కార్పొరేట్ స్థాయిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారన్నారు. విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలు ఇచ్చే మామూళ్ల మత్తులో చూసి చూడనట్టు వ్యవరిస్తున్నారని వారన్నారు. అన్నీ కలిపి ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్కేజీ విద్యార్థులకు 30 వేల నుండి 40 వేల పై గా సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించాల్సి వస్తుందని వారన్నారు. పాఠశాలలో ఎక్కడ మౌలిక వసతులు లేకపోయినప్పటికీ, ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న వారే లేరని, ప్రభుత్వం ఒకే ఫీజు విధానాన్ని తీసుకురావాలని, అధిక ఫీజుల దందాలు అరికట్టాలని, అనుమతులు లేని పాఠశాలలపై, అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. విద్య ప్రైవేటీకరుణకు వ్యతిరే కంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున, దొరేపల్లి మల్లయ్య,మేకల వెంకన్న. జీవన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిశ్రీనివాస్‌కు ఘన నివాళి



హాలియా, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ కురు వృద్ధుడు డి.శ్రీనివాస్ మృతి పట్ల హాలియా మున్సిపాలిటీ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి.శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు పిసిసి అధ్యక్షుడిగా పనిచేసే ముగ్గురు ముఖ్యమంత్రుల క్యాబినెట్లో మంత్రిగా పనిచేసిన శ్రీనివాస్ అందరి మన్ననలు పొందాడని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మున్సిపాలిటీ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహ, ప్రధాన కార్యదర్శి వెంకన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, చాపల నరేందర్, ఆవుల జనార్ధన్, కేసాని యాదయ్య, ఆకుల కొండలు, బండి ఆంజనేయులు, ముత్యాల యాదయ్య, కేసరి వెంకటయ్య, చాపల వెంకన్న, గోపిశెట్టి మధు, ఎడ్ల సోము, మహేష్ గోపిశెట్టి సైదులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కరిస్తా

## - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కారం అయ్యేలా చొరవ చూపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు నేతృత్వంలో చండూరు చేనేత కార్మిక సంఘం, చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిస్) ఆధ్వర్యంలో పలువురు చండూరు పట్టణ చేనేత కార్మికులు మునుగోడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కార్మికులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రిఫ్ట్ ఫండ్ కు సంబంధించి పెండింగ్ చెక్కులు వెంటనే విడుదల అయ్యేలా ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తానన్నారు. చేనేత మిత్ర ద్వారా నెలకు 3,000 వచ్చేలా చూస్తానన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను ఒక్కోటిగా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంతోనే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని గుర్తు చేశారు. వైఎస్ఆర్ హయాంలో 312 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేయించినన్నారు.

# రైతు బందు పై గొల్లగూడ సహకార సమావేశం

**నాగరాత్నంరాజు**

**రైతు బందు (భరోసా) అమలుపై ప్రత్యేక సమావేశం**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గొల్లగూడెం ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక కార్యాలయంలో సహకార సంఘం చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా అమలు పై ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని జిల్లా ఉన్నతాధి కారి ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా సహకార కార్యాలయ డిప్యూటీ రిజిస్టర్ గోలి శ్రీనివాస్ పాల్గొని రైతుల నుండి అభిప్రాయాలు సేకరించారు. సమావేశంలో పాల్గొన్న మెజార్టీ రైతులు 5ఏకరాల వరకే రైతు భరోసా అమలు చేయాలని కోరగా మరి కొంతమంది రైతులు ఎన్ని ఎకరాల ఉన్న సరే ..10 ఎకరాల వరకు రైతు బంధు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. గౌరవ వేతనం పొందే రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులకు పింఛన్ పొందే రిటైర్డ్ ఉద్యోగులకు రైతుబంధు నిలిపి వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి యాంత్రికరణ ట్రాక్టర్లు నాగళ్లు మందు పంపులు మోటార్ పంప్ సెట్లు పశువుల కొట్టాల ఏర్పాటుకు అనేక రకాల పండ్ల తోటల సాగును ప్రోత్సహించాలని సబ్సిడీ మీద అందించి ప్రోత్సహించాలని కోరారు. సమావేశంలో ఏఓ శ్రీనివాస్, వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, డైరెక్టర్లు రుద్రాక్ష వెంకన్న, దేప వెంకటరెడ్డి హాశం రేణుక అంజయ్య ఎల్లయ్య మందడి వెంకట్ రెడ్డి సిఇఓ అనంత రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్లు శివకుమార్, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ తరువాత ప్రజా సేవలో గడపాలి

**తుమ్మల విరారెడ్డి**




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని అనంతరం ప్రజాసేవలో గడపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ నల్గొండ రీజియన్ గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆకాంక్షించారు. శనివారం టిజి ఆర్‌టిసి కంట్రోలర్‌గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ డిపో కార్యదర్శిగా పని చేస్తున్న బోడ స్వామి ఉద్యోగ విరమణ సన్మాన సభ ఆర్టీసీ బస్టాండ్ లో జరిగింది. ఈ సందర్భంగా బోడ స్వామి దంపతులకు సన్మానం చేసి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు ఆర్టీసీ డ్రైవర్‌గా, కంట్రోలర్‌గా సేవలందించి ఉద్యోగ నిర్వహణలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శిగా ఉద్యోగ కార్మికుల సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల హక్కుల రక్షణ కోసం పనిచేసిన బోడ స్వామి ఉద్యోగ విరమణ అనంతరం పేద మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజా జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఎస్‌డబ్ల్యూఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షులు కందుల నర్సింహ, డిపో ఉపాధ్యక్షురాలు రేవతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, నగేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అలుగునూర్ గ్రామానికి చెందిన బంటు క్రాంతి కుమార్, మాజీ ఉపసర్పంచ్ పోడేటి ప్రదీప్, బంటు బద్రిలు ప్రాథమిక పాఠశాలకు పది కుర్చీలను, ఒక మైక్ సెట్‌ను శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య అభినందించి మాట్లాడారు. దాతల సహకారం అభినందనీయమని పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించి నట్లయితే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య, రుద్ర మహేందర్, సరిత, సిఆర్ పి.రవీందర్,శ్రీను, ముత్తయ్య, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శేషలేటి వాగు, వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులకు రిఎస్టిమేషన్ వేయండి

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- బండలమ్మ చెరువు పనులకు కొత్త టెండర్లు పిలవాలి**

**- నియోజకవర్గంలో ఉన్న చెరువులను పటిష్ట పరచడానికి చేపట్టాల్సిన పనులపై నివేదిక ఇవ్వాలి**

**- నీటిపారుదలపై అధికారులతో సమీక్ష సమావేశం**



మునుగోడు, మేజర్‌న్యూస్ : శేషలేటి వాగు, వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులకు సంబంధించి రిఎస్టిమేషన్ వేయండి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గంలోని సాగు నీటి సమస్యలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ బండలమ్మ చెరువు పనులకు కొత్త టెండర్లు పిలవాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఇరిగేషన్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన చెరువులు కుంటలను పటిష్ట పరచడం, పూడిక తీయడం, చెరువుకట్టలపై లీకేజీలు లేకుండా పూడ్చడం, కంపచెట్లను తొలగించడం లాంటి పనులకు సంబంధించి ఎస్టిమేషన్ వేసి నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఫ్లోరైడ్ ప్రభావిత నియోజకవర్గం కావడం వల్ల నియోజకవర్గంలో ప్రవహించే వాగులపై ఎన్నిచోట్ల చెక్ డ్యాముల నిర్మాణం అవకాశం ఉందో ఎస్టిమేషన్ వేసి పంపివ్వాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి పలు మార్పులు సూచించారు. ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గంలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పరిధి ఉందని అలా కాకుండా నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న మర్రిగూడ, గట్టుప్పల్, చండూరు, నాంపల్లి మండలాలను మర్రిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోకి తీసుకురావాలని, యాదాద్రి భువనగిరి జిల్లా భౌగోళిక పరిధిలోని చౌటుప్పల్, సంస్థ నారాయణపూర్ మండలాలను చౌటుప్పల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిధిలోకి వచ్చేలా మార్పులు చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో చండూరు ఆర్డీఓ డి.సుబ్రమణ్యం, దేవరకొండ ఆర్డీఓ, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాసిం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక



నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరుకానున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులు, గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల సత్వర పరిష్కారం దిశగా అధికారులకు తగు సూచనలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే విచ్చేయుచున్నట్లు తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ అనుబంధ సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**ప్రజల సౌకర్యార్థం ఒకే దగ్గర**

# అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉండేలా చూస్తా

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- శిధిలావస్థలో వున్న ప్రభుత్వ కార్యాలయ భవనాలను అకస్మికంగా పరిశీలించిన ఎంఎల్ఏ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఒకే దగ్గర అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉండేలా చూస్తానని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మునుగోడు మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఆర్డబ్ల్యూఎస్, పంచాయతి రాజ్ మరియు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న పలు శాఖల ప్రభుత్వ కార్యాలయ భవనాలను,వాటి స్థలాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన భవన నిర్మాణానికి, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ కళాశాలల భవనాల నిర్మాణానికి సరిపడా అనువైన స్థలం గుర్తించాలని, అదేవిధంగా వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయ భవనాలు శిధిలావస్థలో ఎన్ని ఉన్నాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటి భూమి విస్తీర్ణం ఎంత వుందని సర్వే చేసి పూర్తి వివరాలు అందించాలని మండల రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయ భవనాలు ఒకే దగ్గర ఉండడానికి త్వరలో అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేపిస్తానని అధికారులకు హామీ ఇచ్చారు.

# నిజాం కళాశాల మైదానంలో ఘనంగా హైదరాబాద్ రియలైజేషన్ టూర్ వేడుకలు

## పాల్గొన్న ప్రముఖ యోగ గురువులు, ధ్యానులు జనసంద్రంగా మారిన మైదానం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలో ఉన్న ప్రతి మనిషికి సహజ యోగ ద్వారా వచ్చే ప్రశాంతతను, ఆనందాన్ని అందించటానికి గత మూడు రోజులుగా హైదరాబాద్ రియలైజేషన్ టూర్ ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం కాచిగూడ నుండి నిజాం కాలేజ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృాఎష్ణ మాట్లాడుతూ సహజయోగ ద్వారా వచ్చే అన్ని రకాల ప్రయోజనాలను వివరించారు. యోగ అనేది ఒక రకమైన వ్యాయామం కాదు. రాజ యోగాన్ని అన్ని ఆధ్యాత్మిక మార్గాల్లోనూ గొప్పదిగానూ, యోగాన్ని శాస్త్రీయంగా సాధన చేసే యోగి ఏ ఇతర ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించేవారి కన్నా కూడా శ్రేష్టుడని పేర్కొన్న శ్రీకృాఎష్ణుడి వాక్కును పరమహంస యోగానంద కూడా పునరుద్ఘాటించారని ఆయన తెలిపారు. నిజమైన యోగి తాను భగవంతుడితో అంతరిక అనుశ్రుతి సాధించే వరకు ధ్యానం చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.సుబ్బిరెడ్డి, రామ్మోహన్ రావు, మల్లారెడ్డి, సుప్రజ, సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు.

# అల్వాల్‌లో నియాన్సీ ఫర్నిచర్ షో రూమ్‌ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





ఆల్వాల్ లో లయోల సుచిత్ర రోడ్డులో అబ్బుర పరిచే నూతన రూపాల్లో తయారు చేసిన ఫర్నిచర్, అన్ని హంగులతో వినియోగదారులను అకట్టు కునేవిధంగా ఏర్పాటు చేసినా షో రూమ్ ను యాజమాన్యం ఆహ్వానం మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదునాతన ఆకృాఎతులతో, అందంగా తయారు చేసిన గృాఎహోపకరణాలు ఆకర్షిస్తూ వినియోగదారుల మన్ననలను పొందుతూ దిన దినాభివృాఎద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.అంతకు ముందు బిగ్ బాస్ ఫేమ్, నటి ఆశా అవుట్ లెట్ ను ప్రారంభించిన ఆమె షో రూమ్ కలియ తిరుగుతూ సందడి చేశారు.

# వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్లు,డి.సి.హెచ్.ఎస్.,డి.ఎం.అండ్ హెచ్.ఓ.లతో నిర్వహించిన వంద పడకల ఆసుపత్రి భవన,ఆసుపత్రిలో ఓ.పి.డి.,కొత్త బ్లాక్ నిర్మాణ పనులు,సీతాఫల్‌మండిలో 30 పడకల అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్,కమాటీపురాలో 100 పడకల ఆసుపత్రి,చార్మినార్ ప్రభుత్వ నిజామియా టిబ్బి,కాలేజీ నిజామియా జనరల్ ఆసుపత్రిలో పునర్ నిర్మాణ పునరుద్ధరణ పనులు,కొత్త బ్లాకల నిర్మాణం, సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో సానిటేషన్, టాయిలెట్స్ బ్లాక్స్,యాకుత్‌పురా ఎస్.ఆర్.టి. కాలనీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్,బండ్లగూడ ఏరియా ఆసుపత్రిలో 50 పడకల ఆసుపత్రి, డబీర్‌పురా ఏరియా ఆసుపత్రిలో 100 పడకల,బార్కాస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అఫ్‌గ్రేడేషన్ పనులు,లాలాపేట్ 30 పడకల అర్బన్ హెల్త్ కేర్ సెంటర్,అడ్డగుట్ట 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు,నల్లకుంట ఓ.పి.డి. బ్లాక్,సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ బిల్డింగ్,ఏర్రమంజిల్ ఎం.సి.హెచ్.లో 200 పడకల ఆసుపత్రి, కోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి.,ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ నల్లకుంగట ఫీవర్ ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్,తదితర పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ మొదలుకాని వాటిని వెంటనే టెండర్లను పిలవాలని, నిర్మాణం మొదలైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో టి.ఎం.ఎస్.ఐ.డి.సి. సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేందర్‌రెడ్డి,ఈఈ. చలపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి,డి.సి.హెచ్.సి. డా. సునీత, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. నాయుడు, డి.ఈ.పి. జగదీష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్, రైల్వే కార్మిక నాయకుడు ఆదం సంతోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గములో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు అందరూ కంకణ బద్దులై కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రశాంత చంద్ర మహలనోబిస్ జూన్,19,1893న కొల్‌కత్తాలో జన్మించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 2007 సంవత్సరంనుంచి ప్రతి ఏటా జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగా శనివారం 18వ జాతీయ గణాంక దినోత్సవం "విధాన నిర్ణయాలకు సమాచార వినియోగం" అనే ఇతి వృత్తంతో/నేపథ్యంతో జరుపుకోవడం ప్రత్యేకంగా మన అర్థ గణాంక శాఖకు దక్కిన గౌరవమని,మహలనోబిస్‌గారు రెండవ పంచవర్ష ప్రణాళికలో దేశ పారిశ్రామికీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, దేశ ఆర్థిక పురోగతికి పునాదులు వేసి,1931లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌ని స్థాపించి,వ్యవసాయం,జనాభా అధ్యయనాల్లో గణాంకాల పాత్ర ప్రాముఖ్యాన్ని ప్రపంచానికి తన గణాంకాల పరిశోధనలద్వారా శాస్త్రియ గణాంక విశ్లేషణకు కొత్త కొత్త నమూనా పద్ధతులు రూపొందించి,భారతదేశంలో డేటా సేకరణ ప్రక్రియలను విప్లవాత్మకంగా మార్చి దేశ అభివృద్ధికి బాటలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో 18వ జాతీయ గణాంక దినోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా విచ్చేసి,వారి కరకమలముచేత "జిల్లా గణాంక దర్శిని–2023" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ ఈ సంవత్సరం 18వ జాతీయ గణాంక దినోత్సవానికి నిర్ణయాల కోసం సమాచార వినియోగం నేపథ్యం ఇవ్వడంవల్ల మన దేశ సాంఘిక,ఆర్థిక ప్రణాళిక,అభివృద్ధికి విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర,ప్రాముఖ్యతపై ప్రజల్లో ముఖ్యంగా యువతరంలో అవగాహన కల్పించడం గణాంకాల దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ దిశగా ఈ శాఖలో ప్రచురణకి ప్రత్యేక శ్రద్ధ వహించి,కృషి చేసిన ప్రతి ఒక్క గణాంక అధికారికి సమాచారాన్ని సకాలంలో అందించిన జిల్లా అధికారులందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి డా. ఎస్. సురేందర్‌కూడ పాల్గొని గణాంక దినోత్సవ వేడుకల ప్రాధాన్యత,సుస్థిర అభివృద్ధి సూచీలు దేశ ఆర్థిక స్వాలంబన సాధించడానికి గణాంకాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించిన జిల్లా గణాంక దర్శిని–2023 పుస్తకంలో జనాభా,వాతావరణం, ఆరోగ్యం,కుటుంబ సంక్షేమం,విద్య,రవాణా, కమ్యూనికేషన్,బ్యాంకింగ్,ప్రజా ఆర్థిక వ్యవస్థసామాజీక భద్రత మొదలగు అంశాల సంపుటి విద్యావేత్తలకు, పరిశోధకులకు, అధికారులకు ,ప్రజా ప్రతినిధులకు,ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడుతుందని సురేందర్ తెలిపారు.

# కీర్తిరత్న 'బండారు'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఫెడరేషన్ ఆఫ్ ఎన్‌ఆర్‌ఐ కల్చరల్ అసోసియేషన్ (ఎఫ్ఎన్‌సీఏ)నగరానికి చెందిన సుజాత బండారు (కవయిత్రి, విద్యావేత్త ,సామాజిక సాంస్కృతిక సేవకురాలు)ఉగాది కీర్తిరత్న పురస్కారం అందుకున్నారు. ఎ మలేషియా కౌలాలంపూర్‌లో జరిగిన వేడుకలో ఈ పురస్కారం ఆమె అందుకున్నారు. సాంస్కృతిక రంగంలో చేస్తున్న విశిష్టసేవలకు గాను ఈ అంతర్జాతీయ పురస్కారాన్ని బండారు అందుకన్నారు. .తనకు ఈ పురస్కారం ప్రకటించినందుకు ఎన్‌ఆర్‌ఐ సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డా.ఎంజేఆర్ వరప్రసాద్‌కు బండారు సుజాతా శేఖర్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. కవయిత్రి బుచ్చయ్యశేఖర్‌గుప్త పాల్గొన్నారు.




కాప్రా, మేజర్ న్యూస్.. మేడ్చల్ ,మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోనీ అన్ని డివిజన్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో పలు మౌలిక సదుపాయాల కల్పన, జిల్లా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో పలు అభివృాఎద్ధి పనుల చేపట్టాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు కాసం మహిపాల్ రెడ్డి ,ఫైళ్ల ప్రవీణ్, నేమురి మహేష్ గౌడ్ , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

# ధరణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

## కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో




నల్గొండ జిల్లాలనో కలెక్టరేట్‌లో ధరణి సమస్యలు, పరిష్కారాలపై రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసిఎల్ఏ ఇంఛార్జ్ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెండింగ్‌లో ఉన్న దరణి అప్లికేషన్లు త్వరితగతిన పరిష్కరించాలని చెప్పగా ప్రిన్సిపల్ సెక్రటరీ తెలుపగా, నల్గొండ జిల్లాలో మండలాల వారిగా గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, త్వరలోనే జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం నల్గొండ జిల్లాలో ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో వచ్చే వారాన్ని ధరణి వారంగా భావించి ధరణి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంప్రదించాలని, వీలైనంత తొందరగా పెండింగ్ లేకుండా చూసుకోవాలని, తప్పులు చేయకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వీటిలో కోర్టు కేసులు, నాలా కేసులు, పిఓబి కేసులు, రివర్స్ బ్యాక్ కేసులు అన్నింటిని పరిష్కరించాలన్నారు. ఈ వీడియా కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అడ్మినిస్ట్రేషన్ అధికారి మోతిలాల్, కలెక్టరేట్లోని రెవిన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిండెంట్లు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేషన్ అధికారి మోతిలాల్, కలెక్టరేట్లోని రెవిన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



రాజాపేట మేజర్ న్యూస్ః మండలంలోని రఘునాథపురం ప్రాథమికోన్నత పాఠశాలలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతుల మీదుగా 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన వివేకానంద యువజన సంఘం సభ్యులను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి, ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, కుత్బుల్లాపూర్ మాజీ కార్పోరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ శ్రావణ్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బల్ల యాదేశ్, బింగి రాజు, బింగి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలి మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్, సిలువేరు బాలరాజు, బొంత సుధాకర్, గోలి కిరణ్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, సామల భాస్కర్, కలకుంట్ల సంపత్, కటకం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు స్టే ఉన్న స్థలంలొ ఇంటి నిర్మాణం అడ్డుకున్న మహిళా సంఘాలు



కోదాడ,మేజర్‌న్యూస్:కోదాడ పురపాలక సంఘ పరిధి లోని తమ్మర వెంచర్ లొ నిర్మాణ దశ లో ఉన్న ఇంటి నిర్మాణాన్ని మహిళా సంఘాలు అడ్డుకున్నాయి. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం తమ్మర లోని ఓ వెంచర్ లో అన్నా చెల్లెళ్ళ మద్య వివాదంలో ఉన్న స్థలం లో తమ్మరకు చెందిన సామినేని రమేష్ కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపట్టాడు. దీంతో భాధితురాలు మహిళా సంఘాలను ఆశ్రయించడం తో అన్యాయం పై ఆగ్రహం చెందిన మహిళా సంఘాలు గడ్డపారలతో నిర్మాణం లో ఉన్న ఇంటి గోడ లను గడ్డపార లతో కూల్చి వేసారు.ఇదే విషయం లో గత ప్రభుత్వం లో మహిళ అని చూడ కుండా దాడి చేయడం తో క్రిమినల్ కేసు నమోదు అయింది.

# దాతృత్వంతో తల్లిదండ్రుల పేరు చిర స్మరణీయం





కోదాడ,మేజర్‌న్యూస్: కోదాడ కు చెందిన సజ్జా త్రివేది, హైమావతిల దాతృత్వం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మి నారాయణ రెడ్డి,మునిసిపల్ ఛైర్మన్ సామినేని ప్రమీల రమేష్,మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు లు అన్నారు. శనివారం కోదాడ పట్టణ పరిధి లోని తమ్మర ,కోదాడ బాలికల ఉన్నత పాఠశాలల్లొ, రామాలయంలో, హుజూర్‌నగర్ రోడ్‌లోని సరోజిని ఎజెన్సీ వద్ద శాశ్వతంగా మంచి నీరు అందచే 8 లక్షల విలువ చేసే ప్యూరీ ఫైడ్ వాటర్ ప్లాంట్ లను త్రివేదిహైమావతి దంపతుల తల్లి దండ్రుల సూర్య నారాయణ, సరోజిని, హైమావతిల తల్లి దండ్రులు సజ్జా సూర్యనారాయణ, సరోజిని, ఎర్నేని వెంకటేశ్వరావు, శకుంతల దంపతుల జపకార్థం అందజేసిన సంధర్భంగా దాతలను అభినందించారు. అనంతరం రామాలయంలొ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి ఛైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, సత్యబాబు, గుళ్ళపల్లి సురేష్,కౌన్సిలర్ సామినేని నరేష్,దాతలు సజ్జా త్రివేది, హైమావతి,సరోజిని నటేష్ కుమార్,బొజ్జా మోహన్ రావు, నాగమణి, వేనేపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయుల ధన్యవాదాలు

నడిగూడేం, మేజర్‌న్యూస్ : గత కొంత కాలంగా పెండింగ్ ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులు రాష్ట్ర ప్రభుత్వం సజావుగా పూర్తి చేసి పదోన్నతులు కల్పించడం వ్యాయాం ఉపాధ్యాయ సంఘం నాయకులు డి.నాగేశ్వరావు హర్షం వ్యక్తం చేసారు. శనివారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే నేరం

## కోదాడలొ విజయ హాస్పిటల్ సీజ్

కోదాడ, మేజర్‌న్యూస్ : గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే నేరం అని డిహెంఎచ్ఓ కోటా చలం అన్నారు.శనివారం కోదాడ పట్టణంలో విజయ హాస్పిటల్ చివ్వెంల మండలం ఎంజి తండాకు చెందిన సుహాసినికి స్కానింగ్ చేసినట్లుగా గుర్తించి డ్యాంకు మెంట్లు సాధీనం చేసుకొని వైద్య శాలను సీజ్ చేసారు.

# ముంచుకొస్తున్న ప్రమాదం

రోడ్డు ప్రమాదాలను అరికట్టే పేరుతో మోడీ సర్కార్ ప్రజలను మరింత ఆగాథంలోకి నెట్టేయబోతున్నది. ఇటీవల ఆమోదించిన మోటారు వాహన చట్ట సవరణ(ఎమ్‌వీ యాక్టు) బిల్లు సెప్టెంబర్ నుంచి అమలులోకి రాబోతుంది. దీనివల్ల నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై భారీగానే వడ్డన పడుతుంది. ఈ బిల్లు కోసం నాలుగేండ్లుగా కాషాయ ప్రభుత్వం పడుతున్న తాపత్రయం వెనుక రహస్యం ఏమిటన్న సందేహాలే ఇప్పుడు పటాపంచలయ్యాయి. భద్రత, సౌలభ్యం అంటూ రవాణా వ్యవస్థల్లో ప్రయివేటు శక్తులు, వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకు వాహన చట్ట సవరణ బిల్లును తెచ్చింది. బిల్లులో పేర్కొన్న సవరణలపై చాలా రాష్ట్రాలు అభ్యంతరం తెలిపాయి. ఇది తమ హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశాయి. కార్మిక సంఘాలు కూడా బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. కార్మికుల ఉపాధిని దెబ్బతీసే రీతిలో ఈ బిల్లును ఒప్పుకోబోమని తెగేసి చెప్పాయి. అయినా, వారి మాటను వినేందుకు మోడీ సర్కార్ సిద్ధం కాకపోవడం గమనార్హం. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న విధానాలను, కార్పొరేట్లు, ప్రయివేటు సంస్థలకు రూట్లను అప్పగించడం వంటి వాటిని బిల్లులో నుంచి తొలగించేందుకు ససేమిరా అంటోంది. కేంద్రమంత్రి గడ్కరీ చెప్పినట్టు ఈ బిల్లుతో 2020 నాటికి ప్రమాదాలను సగానికి సగం తగ్గించడం మాట అటుంచి రవాణారంగాన్ని ప్రయివేటు చేతుల్లో కట్టబెట్టడం ఖాయం. లోక్‌సభలో పూర్తి మెజారిటీ, వివిధ పార్టీలను చీల్చి రాజ్యసభలో పెంచుకున్న బలంతో చాలా బిల్లులను మోడీ ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. ఎమ్‌వీ చట్ట సవరణ బిల్లు కూడా అందులో భాగమే.

మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చినకొత్తలోనే మోటారు వాహన చట్టం-2016ను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 2014లో రోడ్డు రవాణా, భద్రతా బిల్లు ఉండగా,, దానిపై వ్యతిరేకత రావడంతో పేరు మార్చి మోటారు వాహన చట్ట సవరణ బిల్లు-2016తో ముందుకొచ్చింది కేంద్రం. వాస్తవానికి 2014లోని బిల్లుకూ, 2016లోని బిల్లుకూ పెద్దగా తేడా లేదన్నది కార్మికసంఘాలు వాదిస్తూ వస్తున్నాయి. తర్వాత ఆయా రాష్ట్రాల సూచనలతో కొన్ని సెక్షన్లలో సవరణలు చేసినట్టు చెప్పినా బిల్లు కాపీని బహిర్గతం చేయలేదు. ఇటీవల ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన సమయంలోనూ ముందస్తుగా బిల్లును సభ్యులకు అందించకపోవడం గమనార్హం. బిల్లులో ప్రధానంగా నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై భారీస్థాయిలో జరిమానాలు విధించడం, ప్రమాదానికి కారణమైన డ్రైవర్లపై చర్యలు తీసుకోవడం, జైలు పాలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అదేవిధంగా బిజీగా ఉన్న రూట్లను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు అనుమతించడం, అటువంటి రూట్లల్లో ఆర్టీసీ బస్సులను అనుమతించకపోవడం, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను పెంచడం, వాహనాల విడిభాగాలు బ్రాండెడ్ వస్తువులే వాడటం, షాపుల్లో స్థానిక ఉత్పత్తుల కొనుగోలుకు నిరాకరణ ఇలా ఎన్నో ప్రజా వ్యతిరేకమైన అంశాలను బిల్లులో కేంద్రప్రభుత్వం చేర్చింది. ఇవన్నీ ప్రజారవాణాను ధ్వంసం చేసేవే. దీనివల్ల ఆర్టీసీ మనుగడకు ప్రమాదం వాటిల్లనుంది. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి విజయవాడ రూట్‌ను ప్రయివేటు వ్యక్తులు కొనుగోలు చేస్తే.. ఆ రూట్‌లో ఆర్‌టీసీ బస్సులు తిరగడానికి వీల్లేదు. ఇది లాభదాయకమైన రూట్లను ప్రయివేటుకు ఇచ్చేసి ఆర్‌టీసీని నిర్వీర్యం చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం కానున్నాయి. ప్రభుత్వఉద్యోగులకు భద్రత ఉండదు. సెక్షన్ 138ను సవరించడం ద్వారా సైకిల్, రిక్షా నడువుతున్న వారి హక్కులు హరించబడతాయి. ఇప్పుడున్న అధికారాలతోనే పోలీసులు ముప్పతిప్పలు పెడుతున్నారు. కొత్త బిల్లుతో మరిన్ని చిక్కులు రావడం ఖాయం. చిన్నచిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్న లక్షలాది మంది భవితవ్యం రోడ్డున పడనుంది. అందుకే ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తమవుతున్నది.

రోడ్డు భద్రత కోసమే ఈ బిల్లును తెచ్చామనీ దీనివల్ల ప్రమాదాలు తగ్గుతాయని కేంద్రమంత్రి గడ్కరీ చెబుతున్నారు. జరిమానాలు విధించడమే రోడ్డు భద్రతకు సరైన మార్గమని చూపడం దురదృష్టకరం. ప్రమాదాలు జరగడానికి డ్రైవర్లనే బాధ్యులుగా చూపడం సరికాదు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పాటు కాంట్రాక్టర్ల లోపాలున్నాయి. ముందుగా వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది. వాహనాలకు పర్మిట్‌లు, రిజిస్ట్రేషన్లు, లైసెన్సు ఇవ్వడం ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వాల పరిధిలో ఉన్నాయి. ఈ సవరణతో కేంద్రం పరిధిలోకి వెళ్లబోతున్నాయి. కేంద్రం ఏర్పాటు చేసే ఒక సంస్థ రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్ రెండు ప్రక్రియలనూ ఔట్‌సోర్సింగ్ చేస్తుంది. అంటే రాష్ట్రాలకు ఉన్న హక్కులను కేంద్రం కాలరాయడమే. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం. బిల్లు విషయంలో కేంద్రం చెబుతున్న దానికి చేస్తున్న పనులకు పొంతనలేదు. ఇలాంటి ప్రమాదకరమైన బిల్లును తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. కోట్లాదిమంది కార్మికుల పొట్టకొట్టే బిల్లును నిలువరించేందుకు ప్రజలు సన్నద్ధం కావాలి.

సూర్య



# బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం





బీబీనగర్, మేజర్‌న్యూస్ : బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిలు శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సందర్శించారు. ఎయిమ్స్ ఆసుపత్రిలోని ప్రతి వార్డులను తిరిగి డైరెక్టర్ వికాస్ భాటీయాను వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలందరికి వైద్య సేవలు అందు బాటులోకి తేవాలనే ఉద్దేశంతో అనాటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషితో బీబీనగర్‌లో నిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేశారని తెలిపారు.తరువాత అది ఎయిమ్స్‌గా రూపుదిద్దుకుందని, కాంగ్రెస్ ప్రభు త్వ హయంలోనే ఎయిమ్స్‌లో వైద్య సేవలు ప్రారంభం అయినప్పటికి బీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎయి మ్స్‌లో ఇంకా పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులో లేవని అన్నారు. ఇప్పటికైన పూర్తి స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని ఎయిమ్స్ డైరెక్టర్‌ను కోరారు. తను ఎయిమ్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎయిమ్స్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న భవనా లను తర్వగా పూర్తి చేసి స్థానికులను ఉగ్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే,జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, సందిగారి బస్వయ్య, కాసుల ఆంజనేయులు గౌడ్, దండెం ప్రభాకర్, నారగోని మహేష్ గౌడ్, ఎయిమ్స్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతు భరోసా అమలు పై రైతులఅభిప్రాయ సేకరణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు శనివారం తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం నందు ప్రత్యేక సర్వసభ్య సమావేశంను డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సూర్యాపేట జిల్లా సహకార శాఖ డిప్యూటీ రిజిస్టర్ గజవెల్లి శ్రీనివాస్ రైతుల అభిప్రాయాలను సేకరించారు. రైతులందరూ 10 ఎకరాల వరకు ఉన్న రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరినారు. వ్యవసాయం సాగు చేసే రైతుల భూములకే రైతు భరోసా కల్పించాలని కోరినారు వ్యవసాయానికి అనుగుణంగా లేని భూములను రైతు భరోసా నుంచి తొలగించాలని కోరినారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా కల్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్, ఆడిటర్ రామచంద్రయ్య, ఏడి జగ్గు నాయక్, ఏవో బాలకృష్ణ, ఏఈఓలు మనోహర్, లక్ష్మీప్రసన్న, సృజన, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు పెండెం యాదగిరి, రామచంద్రు, మల్లయ్య, బిక్షం రెడ్డి, రవీందర్ రెడ్డి యాకయ్య, ఇదప్ప, రామ నర్సమ్మ, పూలమ్మ వివిధ గ్రామాల రైతులు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్ ఉమేష్ పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణం తో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శన మూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచ రాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 24,38,693.

# ఎల్‌ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లి తండా కు చెందిన రామవాతు రాజు నాయక్ కిడ్నీ సమస్యతో బాధపడుతుండడంతో శనివారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వైద్యానికి అతనికి రూ.2,50,000ల ఎల్‌వోసి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బంటు గణేష్, ఇంద్రియాల గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గుగులోతు మహిపాల్ నాయక్, బానోత్ రాంబాబు నాయక్, ధరావత్ రమేష్ నాయక్, రామావత్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు పెంచేలా ఆరోగ్యశాఖ కృషి చేయాలి

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు రవీంద్ర నాయక్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచేలా ఆరోగ్యశాఖ, ప్రైవేటు ఆసపత్రులవారు సమన్వయంతో కృషి చేయాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు రవీంద్ర నాయక్ అన్నారు. శనివారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అధికారులకు జాతి ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచేలా ఆరోగ్యశాఖ, ప్రైవేటు ఆసుపత్రుల వారు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. మాత శిశు మరణాలను తగ్గించేందుకు ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు గర్భిణీలకు సేవలు సక్రమంగా అందేవిధంగా చూడాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అన్ని రకాల సేవలు అందేలా చూడాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాలను రాష్ట్రంలో యాదాద్రి జిల్లా మొదటి మూడు స్థానాలలో ఉండేందుకు కృషి చేయాలి అని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం అని, అలాంటివి చేసిన స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలం మొదలైనందున మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా రాకుండా ముందు జాగ్రత్తగా ప్రణాళిక చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి సబ్ యూనిట్ అధికారి ఏరియా అలర్ట్ చేసి పర్యవేక్షణ చేయాలని అన్నారు. గర్భిణీలకు బర్త్ ప్లానింగ్ పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల నందు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా"పాపారావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వోలు డా"శిల్పని, యశోద, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, మధుసూదన్ రెడ్డి, మధు, సాయిరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్,వసంత ,ఇస్తారి, పోతారెడ్డి, చంద్రశేఖర్, శ్వేత, అరుంధతి, శ్రీదేవి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలములోనీ గూడపూర్ గ్రామానికి చెందిన బైరు వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ శనివారం వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి తన వంతుగా బియ్యం అందజేశారు. ఈ వెంకటయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి నరసింహ, భూత్ అధ్యక్షులు మెడీ పెద్దులు, వేముల శ్రీరంగం, దేశిడి రవి, వేముల బద్రి పాల్గొన్నారు.